భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

28, సెప్టెంబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పటాన్చెరువు నియోజకవర్గంలో పలు అమ్మవారి మండపాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సందర్శించారు.పటాన్‌చెరు పట్టణంలోని ప్రాంతాలలోని నర్ర బస్తి, ఎం.జీ రోడ్, బండ్లగూడ పరిధిలోని బాలాజీ నగర్, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో శ్రీదుర్గామాత మండపాలను బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ ప్రిథ్వీరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

© 2025 Bharath Samachar